పెన్ పవర్
తెలంగాణ రౌండప్
శనివారం 26 ఏప్రిల్ 2025 పేజీలు 8

# అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రపంచానికి చాటి చెప్పాం

- భారత్ సమ్మిట్‌లో తెలంగాణకు పెట్టుబడులను ఆహ్వానించాం
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని, సంక్షేమాన్ని భారత్ సమ్మిట్ వేదికగా ప్రపంచానికి చాటిచెప్పామంటూ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. శుక్రవారం నోవాటెల్ హొటల్‌లో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, కేంద్ర మాజీ మంత్రి సల్మాన్‌ఖుర్షీద్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, భారత్ సమ్మిట్ కన్వీనర్ పుష్పరాజ్, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి,

-6లో



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు..

## మేడ్చల్ జిల్లాలో విస్తృతంగా...

# భూ భారతి సదస్సులు

### రోజుకో గ్రామంలో "భూ భారతి" అవగాహన సదస్సుల నిర్వహణ..

- మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండలం ఏదులాబాద్ గ్రామంలో శుక్రవారం సదస్సు..
- ముఖ్య అథిథులుగా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, కలెక్టర్ గౌతమ్ హాజరు..
- భూస్వాముల భూ సమస్యలు పరిష్కరించే అధికారం రెవెన్యూకి కల్పించారు..
- ప్రతి గ్రామంలో తహశీల్దార్‌లు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారన్న కలెక్టర్..
- రైతుల పెండింగ్ సమస్యలకు భూ భారతిలో పరిష్కారం లభిస్తుంది: అడిషనల్ కలెక్టర్..

మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి (రెవెన్యూ)

-2లో

## ఎస్సీ వర్గీకరణ చట్టంపై హైకోర్టుకు

# మాల మహానాడు

- 2011 జనాభా లెక్కల ఆధారంగా వర్గీకరణ జరిగింది
- ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారాయి
- విచారణకు స్వీకరించిన సీజే, రేణుకా యారా ధర్మాసనం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఎస్సీ వర్గీకరణపై మాలమహానాడు హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసింది. ఎస్సీ ఉప కులాల వర్గీకరణ వన్ మ్యాన్ కమిషన్ ఆధారంగా జరిగిందని పిటిషన్ లో పేర్కొంది. 2011 జనాభా లెక్కల ఆధారంగా వర్గీకరణ చేశారని, అప్పటికీ ఇప్పటికీ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని పేర్కొంది. ప్రస్తుత పరిస్థితులకు ఆధారంగా డేటాను సేకరించడంలో ప్రభుత్వం విఫలమైందని పేర్కొంది. కేసు

-6లో

# బ్యాంకు లింకేజీ ఉంటేనే.. యువతకు ఉపాధి యూనిట్లు

## రాజీవ్ యువ వికాసంలో తప్పనిసరిగా అమలు

**హైదరాబాద్ పెన్ పవర్:**రాజీవ్ యువ వికాసం పథకం కింద మంజూరు చేసే యూనిట్లకు బ్యాంకు లింకేజీని ప్రభుత్వం తప్పనిసరి చేసింది. రాయితీ పోను మిగతా వాటా భరించేందుకు లబ్ధిదారు సిద్ధంగా ఉన్నా యూనిట్లు మంజూరు చేయకూడదని నిర్ణయించింది. పథకం అమల్లో పారదర్శకత పెంచేందుకు, నిధులు పక్కదారి పట్టకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. ఇటీవల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ జిల్లా సంక్షేమాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఈ మేరకు స్పష్టత ఇచ్చింది. క్షేత్ర స్థాయిలో పరిశీలన తర్వాత అర్హుల జాబితాను బ్యాంకర్లకు పంపించి,

-6లో




## రూ.4,150 కోట్లతో 'టీజీ-స్వస్థ్'

-6లో



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు..

# మేడ్చల్ జిల్లాలో విస్తృతంగా...

# భూ భారతి సదస్సులు

## రోజుకో గ్రామంలో “భూ భారతి” అవగాహన సదస్సుల నిర్వహణ..

మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి (రెవెన్యూ)

- మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండలం ఏదులాబాద్ గ్రామంలో శుక్రవారం సదస్సు..
- ముఖ్య అథిధులుగా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, కలెక్టర్ గౌతమ్ హాజరు..
- భూస్వాముల భూ సమస్యలు పరిష్కరించే అధికారం రెవెన్యూకి కల్పించారు..
- ప్రతి గ్రామంలో తహశీల్దార్‌లు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారన్న కలెక్టర్..
- రైతుల పెండింగ్ సమస్యలకు భూ భారతిలో పరిష్కారం లభిస్తుంది: అడిషనల్ కలెక్టర్..

-2లో

### మళ్ళీ విఆర్వోల వ్యవస్థ బలోపేతం: అడిషనల్ కలెక్టర్..

గతంలో ఇతర శాఖల్లో విలీనం చేసిన విఆర్వోల వ్యవస్థను మళ్ళీ రంగంలోకి దింపనున్నట్లు.. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి (రెవెన్యూ) అన్నారు..ఆయన సదస్సులో మాట్లాడుతూ భూ భారతి చట్టం ద్వారా రెవెన్యూ అధికారులపై మరింత బాధ్యత పెరిగిందన్నారు.. ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని, ధరణి స్థానంలో కొత్తగా ఈ భూ భారతి వ్యవస్థను అమలు చేస్తున్నట్లు తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ రైతులకు న్యాయబద్ధమైన మార్గం కల్పిస్తోందని అన్నారు.. ఇంటి స్థలాలు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డులతో వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయడంతో పాటు, భవిష్యత్తులో పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అదనపు కలెక్టరు విజయేందర్ తెలిపారు.. అదేవిధంగా గతంలో రెవెన్యూ నుండి వేరుచేసిన విఆర్వోల వ్యవస్థను మళ్ళీ నియమించి, భూ భారతి చట్టాన్ని మరింత బలోపేతం చేయడానికి ఉపయోగిస్తామని అన్నారు.. ఈ సదస్సులో కీసర ఆర్డీఓ ఉపేందర్ రెడ్డి, ఘట్కేసర్ తహశీల్దార్ రజనీ, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, రైతులు, ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




సదస్సులో ప్రసంగిస్తున్న కలెక్టర్ గౌతమ్..

### ఎవ్వరికీ నష్టం వాటిల్లకుండా పకడ్బందీగా సర్వేలు..

రైతులు కోరుకుంటే లైసెన్స్ ఉన్న సర్వేయర్‌ల నియామకంతో, సర్వే నిర్వహించి భౌతిక సరిహద్దుతో చేయించిన ల్యాండ్ మ్యాపులను ప్రభుత్వ సర్వేయర్లు మళ్లీ వాలిడేట్ చేసిన తరువాతే మీకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లలో ల్యాండ్ మ్యాపులు వస్తాయని, దీని వల్ల ఎవరికి నష్టం జరగదని, ఇకపై పకడ్బందీగా మీ భూ సరిహద్దులు ఉంటాయని, అది కూడా రైతు ఒప్పుకుంటేనే భూ సర్వే చేస్తామని కలెక్టర్ తెలిపారు.. ధరణితో పిఓబి సమస్యలు చాలా ఉన్నాయని, భూ భారతి చట్టంలో పిఓబి రద్దుచేసే అధికారం కల్పించడం జరిగిందన్నారు.. ఈ భూభారతి చట్టంలో ప్రతి సంవత్సరం డిసంబర్ 31న ఆ సంవత్సరంలో జరిగిన మార్పులు, చేర్పులను ఆన్‌లైన్‌లో ప్రింట్ తీసి ప్రతి గ్రామ పంచాయతీ నోటీసు బోర్డులలో ప్రదర్శిస్తారని అందువల్ల ప్రతిఒక్కరి భూముల రికార్డుల వివరాలు తప్పక తెలుస్తాయని కలెక్టర్ వివరించారు..

భూ భారతి చట్టంతో రైతులు, భూస్వాముల భూ సమస్యలు తీర్చే అధికారం రెవెన్యూ అధికారులకు కల్పించడం హర్షించదగిన విషయమని, తద్వారా సమస్యలకు రెవెన్యూ అధికారులు శాశ్వత పరిష్కారం చూపుతారని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు అన్నారు.. శుక్రవారం ఘట్‌కేసర్ మండలంలోని ఎదులాబాదు గ్రామంలోని డిఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డితో కలిసి కలెక్టర్ గౌతమ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.. ఈ సందర్భంగా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ భూ భారతి చట్టం అమలుతో రైతుల, భూస్వాముల భూ సమస్యలు ప్రత్యక్షంగా పాల్గొని, పరిష్కరించే అధికారం రెవెన్యూ అధికారులకు ఈ చట్టంలో కల్పించారని ఆయన పేర్కొన్నారు.. తద్వారా సమస్యలకు రెవెన్యూ అధికారులు శాశ్వత పరిష్కారం కల్పిస్తారని అన్నారు. ప్రతి గ్రామంలో తహశీల్దార్‌లు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారని కలెక్టర్ సూచించారు..

### వ్యక్తిగత భూ సమస్యలకు సదస్సులో దరఖాస్తు చేసుకోవచ్చు:కలెక్టర్..

ఆయా గ్రామాలలో నిర్వహించే భూ భారతి అవగాహన సదస్సుల్లో వారి వారి వ్యక్తిగత భూ సమస్యలకి సంబంధించి దరఖాస్తులను సమర్పిస్తే వెంటనే సంబంధిత అధికారులు రైతుల వద్దకే వెళ్ళి సమస్యలు పరిష్కరిస్తారని కలెక్టర్ గౌతమ్ వివరించారు.. ధరణిలో రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌కు ఎలాంటి అధికారాలు కల్పించనందునే, ఆ సమస్యలన్ని అధిక సంఖ్యలో పెండింగ్‌లో ఉండి.. పరిష్కారం కాలేదని ఆయన పేర్కొన్నారు.. భూ భారతి ద్వారా ప్రతి సమస్యకు పరిష్కారం దొరుకుతుందన్నారు.. పాసు బుక్కులు రాని వారికి కొత్త పాసు పుస్తకాలు ఇవ్వడం , అలాగే పాసుబుక్కులలో తప్పులను సవరించడం ఈ భూభారతి చట్టం ద్వారా చేయవచ్చని తప్పనిసరిగా రైతుల సమస్యలు తీరుస్తామని కలెక్టర్ గౌతమ్ అన్నారు..

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేసిన భూ భారతి చట్టం రైతులకు చుట్టంగా మారబోతుందని రాష్ట్ర వ్యాప్తంగా సదస్సులు నిర్వహించి ప్రభుత్వం అవగాహన కల్పిస్తోంది..! ధరణీ లోపాలతో వేల సంఖ్యలో పెండింగ్‌లో ఉన్న రైతుల భూ సమస్యలకు, ఈ భూ భారతి చట్టం శాశ్వత పరిష్కారం చూపుతుందని..! ఒక్కో గ్రామంలో సదస్సులు నిర్వహించి కలెక్టర్‌లు, అడిషనల్ కలెక్టర్‌లు, ఆర్డీవోలు, తహశీల్దార్‌లు అవగాహన కల్పించడానికి ప్రధాన కారణం..! గతంలో ధరణీ లోపాలతో రైతులు ఎన్నో సమస్యలు ఎదుర్కున్నది కళ్లారా చూసింది అధికార యంత్రాంగమే..! అందుకే గ్రామగ్రామన ఈ భూ భారతి చట్టంపై పూర్తి అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది.. మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఏప్రిల్ 24:




అవగాహన సదస్సులో సందేహాలను కలెక్టర్‌తో ప్రస్తావిస్తున్న రైతులు..

## ట్రబుల్ షూటర్ సైలెంట్! సిల్వర్ జూబ్లీ వేళ కీలక పరిణామం..

# కేసీఆర్ కావాలనే హరీశ్‌ను పక్కన పెట్టారా?

- మొదట వరంగల్ సభ బాధ్యతలు
- సభాస్థలి పరిశీలించి రాగానే పక్కకు
- సభాస్థలి ఉనికి చర్ల నుంచి ఎల్కతుర్తికి మార్పు
- సిద్దిపేటకే పరిమితమైన మాజీ మంత్రి
- హరీశ్ స్థానం పూడ్చేందుకు రంగంలోకి కవిత
- తెలంగాణ భవన్ కు రాని హరీశ్ రావు
- సొంత సెగ్మెంట్?లో పాదయాత్ర



హైదరాబాద్ పెన్ పవర్: భారత రాష్ట్ర సమితి రజతోత్సవ వేళ ఆ పార్టీలో ట్రబుల్ షూటర్ గా పేరున్న హరీశ్ రావు సైలెంట్ గా ఎందుకున్నారు..? మొదట ఉనికి చర్లలో సభ నిర్వహించాలని భావించిన గులాబీ బాస్ ఎల్కతుర్తికి ఎందుకు సభాస్థలిని మార్చారు..? ఏర్పాట్ల బాధ్యతలను మాజీ మంత్రి హరీశ్ రావుకు అప్పగించిన కేసీఆర్ ఆ తర్వాత ఆయనను సైలెంట్ గా ఎందుకు పక్కన పెట్టారు? తర్వాత జిల్లాల వారీగా జరిగిన సమీక్షలకు హరీశ్ రావును ఎందుకు పిలవ లేదు.? మునుపెన్నడూ లేని విధంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎందుకు సభాస్థలి పరిశీలన, కార్యకర్తల సమావేశాల్లో ఎందుకు యాక్టీవ్ అయ్యారు.? ఈ అంశాలపై బీఆర్ఎస్ లో కీలకంగా చర్చ జరుగుతోంది.

**హైండ్ ద స్ర్కీన్!**

బీఆర్ఎస్ రజతోత్సవ సభ గులాబీ దళంలో గుబులు రేపుతోంటద. 2001 ఏప్రిల్ 27న పురుడు పోసుకున్న నాటి తెలంగాణ రాష్ట్ర సమితే ఇప్పటి భారత రాష్ట్ర సమితి. తన 24 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తిచేసుకొని ఈ నెల 27న 25వ పడిలోకి అడుగు పెడుతోంది. ఈ పాతికేళ్ల పండుగ ఉత్సవాలను 10 లక్షల మందితో బహిరంగ సభను ఘనంగా నిర్వహించి సక్సెస్ చేయాలని గులాబీ బాస్ కేసీఆర్ నిర్ణయించారు. హనుమకొండ జిల్లా ఉనికి చర్ల వద్ద బహిరంగ సభకు ప్లాన్ చేసి ఆ బాధ్యతలను హరీశ్ రావుకు అప్పగించారు. మరుసటి రోజు హరీశ్ రావు సభా స్థలిని పరిశీలించేందుకు వెళ్లారు. ఈ సందర్భంగా వరంగల్ ఉమ్మడి జిల్లాకు చెందిన నేతలు ఎర్రబెల్లి దయాకర్ రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి భారీ కాన్వయ్ తో హరీశ్ రావు ఘనస్వాగతం పలికారు. మరుసటి రోజు సీన్ చేంజ్ అయ్యింది. సభా వేదిక కూడా మారిపోయింది.

**ఉనికి చర్ల నుంచి ఎల్కతుర్తి**

హరీశ్ రావు ఉనికి చర్ల సభాస్థలిని పరిశీలించిన తర్వాత సభా స్థలి మారిపోయింది. ఎల్కతుర్తి అనుకూలంగా ఉందని అక్కడే సభ నిర్వహించాలనే ప్రతిపాదన తెరమీదకు తెచ్చారు. ఆ తర్వాత హరీశ్ రావును సైలెంట్ గా ఆ బాధ్యతల నుంచి తప్పించారు. స్థానిక నాయకులే తొలుత ఆ బాధ్యతలు చూశారు. అదే సమయంలో ఎర్రవెల్లి ఫాంహౌస్ లో జరిగిన జిల్లాల వారీ సమీక్షకు హరీశ్ రావును ఆహ్వానించలేదు. కేవలం ఆయనను ఉమ్మడి మెదక్ జిల్లాకు మాత్రమే పరిమితం చేశారు. ఏర్పాట్ల విషయం మొత్తం కేటీఆరే పర్యవేక్షిస్తున్నారు. అయితే ప్రస్తుతం బీఆర్ఎస్ సభ జరుగుతున్న ఎల్కతుర్తి మండల కేంద్రం హుస్నాబాద్ సెగ్మెంట్ పరిధిలోకి వస్తుంది. అలాగే కరీంనగర్ పార్లమెంటు సెగ్మెంట్, హనుమకొండ జిల్లా పరిధిలో ఉంటుంది. అంటే ఈ మూడు జిల్లాల నేతలు కీలకంగా సభ నిర్వహణ బాధ్యతలు చూడాలి. హరీశ్ రావు సొంత జిల్లా పరిధిలోని నియోజకవర్గంలో మీటింగ్ జరుగుతున్నా ఆయన అటువైపు వెళ్లకపోవడం చర్చనీయాంశంగా మారింది.

**రంగంలోకి కవిత**

బీఆర్ఎస్ రజతోత్సవ సభకు జిల్లాల నుంచి జన సమీకరణ కోఆర్డినేషన్ బాధ్యతలను ప్రస్తుతం ఎమ్మెల్సీ కవిత చూస్తున్నారు. ఆమె జిల్లాల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహించడంతో పాటు కేసీఆర్ ఆదేశాలను పాటిస్తూ ఎప్పటికప్పుడు కోఆర్డినేషన్ చేస్తున్నారు. ఇప్పటి వరకు నాలుగు ఉమ్మడి జిల్లాల సమావేశాలు నిర్వహించారు. మహిళా నాయకులతో కలిసి ఎల్కతుర్తి సభాస్థలిని పరిశీలించారు.

**సిద్దిపేట నుంచి పాదయాత్ర**

ఎల్కతుర్తి రజతోత్సవ సభకు బీఆర్ఎస్ కార్యకర్తలు ఇవాళ ఉదయం పాదయాత్రగా సిద్దిపేట నుంచి పాదయాత్రగా బయల్దేరారు. సుమారు 1500 మంది కార్యకర్తలు వెళ్తున్న ఈ ర్యాలీని హరీశ్ రావు ప్రారంభించారు.

# బందిపొరాలో ఎన్‌కౌంటర్.. లష్కరే టాప్ కమాండర్ హతం..



హైదరాబాద్ పెన్ పవర్: జమ్మూకశ్మీర్‌లో ఉగ్ర మూకలపై భద్రతా దళాలు తుపాకులు గర్జిస్తున్నాయి. తాజాగా లష్కరే టాప్ కమాండర్ అల్తాఫ్ లల్లీని మట్టుబెట్టాయి. పహల్గాం దాడిలో పాల్గొన్న వారి కోసం జల్లెడపడుతున్న భద్రతా దళాలకు బందీపొరాలో అల్తాఫ్ ఆచూకీ తెలిసింది. శుక్రవారం ఉదయం ఆర్మీ-పోలీసు దళాలు జాయింట్ ఆపరేషన్ చేపట్టాయి. ఈక్రమంలో ఉగ్రవాదులను గుర్తించడంతో ఎన్‌కౌంటర్ మొదలైంది. తొలుత ఓ ఉగ్రవాది గాయపడ్డాడు. ఆ తర్వాత భద్రతా దళాల్లోని అధికారి బాడీగార్డులకు తూటాలు తాకాయి. ఈక్రమంలో అల్తాఫ్‌ను మట్టుబెట్టాయి. ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది కశ్మీర్‌లో అడుగుపెట్టిన వేళ ఈ ఎన్‌కౌంటర్ చోటుచేసుకోవడం గమనార్హం.

**పహల్గాం ఉగ్రమూకకు నేరుగా హాఫీజ్ సయీద్‌తో లింకులు..**

పహల్గాంలో ఉగ్రదాడి వెనక లష్కరే చీఫ్ హాఫీజ్ సయీద్ పాత్ర నేరుగా ఉన్నట్లు దర్యాప్తు బృందాలు గుర్తించాయి. కశ్మీర్‌లో చురుగ్గా పనిచేస్తున్న మాడ్యూల్‌ను అతడే స్వయంగా నియంత్రిస్తున్నట్లు గుర్తించారు. దీనిలో అత్యధిక మంది విదేశీ ఉగ్రవాదులు, కొందరు మాత్రమే స్థానికులు ఉండేటట్లు చూసుకొన్నారు. వీరికి అండగా క్షేత్రస్థాయిలో సమాచార సేకరణ, లాజిస్టిక్స్, దాక్కొనేందుకు ప్రదేశాలు ఏర్పాటుచేసేందుకు కొందరు స్థానికులు పనిచేసేవారు. ఈ ఉగ్రబృందం కొన్నేళ్ల నుంచి ఇక్కడ చాలా దాడుల్లో పాల్గొంది. గత రెండేళ్లలో జరిగిన సోనమార్గ్, బూటపత్రి, గందర్బాల్ జరిగిన హైప్రొఫైల్ దాడుల్లో కూడా ఇవి పాల్గొన్నాయి. గతేడాది అక్టోబర్‌లో బూటపత్రిలో ఇద్దరు ఆర్మీ సిబ్బందిని హత్య చేసింది. అదే నెలలో సోనమార్గ్ సొరంగంలో పనిచేస్తున్న ఆరుగురు కార్మికులను కాల్చిచంపింది. ఈ ఉగ్ర బృందంలో కీలక సభ్యుడైన జునైద్ అహ్మద్ భట్ డిసెంబర్‌లో భద్రతా దళాలు దాచిగామ్ వద్ద ఎన్‌కౌంటర్ చేశాయి. మిగిలిన ఉగ్రవాదులు పారిపోయారు. ఆ తర్వాత ఈ బృందం చాలాకాలం అడవుల్లో ఎవరి కంటా పడకుండా గడిపింది.

ఈ బృందం నేరుగా హాఫీజ్ సయీద్, అతడి డిప్యూటీ సైపుల్లా నుంచే ఆర్డర్లు తీసుకొనేది. ఇంటెలిజెన్స్ బృందాల అంచనాల ప్రకారం వీరికి భావజాలంతోపాటు ఇతర ఏర్పాట్లు వ్యూహాత్మకంగా

సలహాలు, సూచనలు పాక్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ, మిలిటరీ నుంచి వచ్చేవని తెలిపారు. ఈ ఉగ్ర మూక పహల్గాంలో మూడు ప్రదేశాల్లో అత్యధికమందిని చంపారు. తొలుత ఒకచోట ఐదుగురిని కాల్చగా.. మైదాన ప్రాంతంలో ఇద్దరిని.. పారిపోయేందుకు యత్నించిన వారిలో చాలామందిని కంచె వద్ద హత్య చేశారు. ఈ ఉగ్రమూకలో హాషీమ్ మూసా, అలిభాయ్ పాక్ జాతీయులు. ఈ మొత్తం బృందంలో ప్రతి సభ్యుడిపైనా ప్రభుత్వం రూ.20 లక్షల రివార్డ్‌ను ప్రకటించింది.

## మసీదు వద్ద నల్ల బ్యాడ్జీలు పంపిణీ చేసిన అసదుద్దీన్ ఒవైసీ

- పహల్గాం ఉగ్రదాడిపై అసదుద్దీన్ ఒవైసీ నిరసన
- శుక్రవారం ప్రార్థనల ముందు నల్ల బ్యాడ్జీలు పంపిణీ
- ఉగ్రదాడిపై ప్రభుత్వ కఠిన చర్యలకు ఒవైసీ మద్దతు
- పాక్‌కు నీటి సరఫరా నిలిపివేతపై కేంద్రాన్ని ప్రశ్నించిన వైనం




**హైదరాబాద్ పెన్ పవర్:**పహల్గాం ఉగ్రవాద దాడిని ఖండిస్తూ ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ వినూత్న రీతిలో నిరసన తెలిపారు. శుక్రవారం ప్రార్థనలకు ముందు శాస్త్రిపురంలోని మసీదు వద్ద ఆయన ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. చార్మినార్, మక్కామసీదు పరిసర ప్రాంతాల్లో పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేశారు. శుక్రవారం ప్రార్థనల కోసం మసీదుకు వచ్చిన వారికి అసదుద్దీన్ ఒవైసీ స్వయంగా నల్ల బ్యాడ్జీలను పంపిణీ చేశారు. తాను కూడా చేతికి నల్ల బ్యాడ్జీ ధరించారు. పహల్గాం ఉగ్రదాడికి వ్యతిరేకంగా నిరసన తెలిపేందుకు అందరూ నల్ల బ్యాడ్జీలు ధరించాలని ఆయన అక్కడి వారికి పిలుపునిచ్చారు. ఉగ్రవాద చర్యలను తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడి విషయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన వైఖరిని తాను సమర్థిస్తున్నట్లు ఒవైసీ ఈ సందర్భంగా వెల్లడించారు. అయితే, ఇదే సమయంలో పాకిస్థాన్‌కు నీటి సరఫరా నిలిపివేయాలనే వాదనలపై ఆయన స్పందిస్తూ, ఒకవేళ నీటిని నిలిపివేస్తే, ఆ నీటిని ఎక్కడ నిల్వ చేస్తారని కేంద్రాన్ని ప్రశ్నించారు.

**మక్కా మసీదులో నల్ల రిబ్బన్లు ధరించి నిరసన**

పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా మక్కా మసీదులో ముస్లింలు నల్ల రిబ్బన్లు ధరించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రార్థనల అనంతరం పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కొంత దూరం ర్యాలీ నిర్వహించారు. హిందూస్థాన్ జిందాబాద్ అంటూ నినదించారు.

## బోడుప్పల్ లో ఆక్రమణల కూల్చివేత



**హైదరాబాద్ పెన్ పవర్:**బోడుప్పల్ లో రోడ్డు ఆక్రమణలపై మున్సిపల్ కమిషనర్ శైలజ తీవ్రంగా స్పందించారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డును ఆక్రమించి కట్టిన గోడను బుల్డోజర్ తో కూల్చివేయించారు. అధికారుల వివరాల ప్రకారం.. బోడుప్పల్ ఆర్ఎన్ఎస్ కాలనీలో ఓ రోడ్డును ఆక్రమించి విజన్ పీజీ కళాశాల యాజమాన్యం భవనం నిర్మించింది. దీనిపై స్థానికులు ఫిర్యాదు చేయగా శుక్రవారం మున్సిపల్ కమిషనర్ శైలజ స్పందించారు. కాలనీని పరిశీలించి రోడ్డు ఆక్రమణ నిజమేనని నిర్ధారించారు. పోలీసు బందోబస్తు మధ్య శుక్రవారం అక్రమ నిర్మాణాలను కూల్చివేయించారు. అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని కమిషనర్ శైలజ స్పష్టం చేశారు. కార్పొరేషన్ పరిధిలో అనేక అక్రమ నిర్మాణాలు, షెడ్డు నిర్మాణాలపై త్వరలో చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ తో పాటు టౌన్ ప్లానర్ కావ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికలు.. బీఆర్ఎస్‌పై ఎన్నికల సంఘానికి బీజేపీ ఫిర్యాదు

**రెండు రోజుల క్రితం హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు**

**ఎన్నికలను బహిష్కరించిన బీఆర్ఎస్**

**పోలింగ్‌లో బీఆర్ఎస్ పాల్గొనలేదని బీజేపీ ఫిర్యాదు**



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలో ప్రతిపక్ష పార్టీ అయిన బీఆర్ఎస్ పై... బీజేపీ రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. ఇటీవల జరిగిన హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పాల్గొనకుండా బహిష్కరించిందని బీజేపీ తన ఫిర్యాదులో పేర్కొంది. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో బీఆర్ఎస్ ఉద్దేశపూర్వకంగానే ఎన్నికలకు దూరంగా ఉండి, పరోక్షంగా మజ్లిస్ పార్టీకి లబ్ధి చేకూర్చాలని చూస్తోందని బీజేపీ మొదటి నుంచి ఆరోపిస్తోంది. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు తమ అభ్యర్థులను బరిలోకి దింపలేదు. దీంతో మజ్లిస్, బీజేపీ మధ్యే ప్రధాన పోటీ నెలకొంది. ఈ ఎన్నికల్లో మజ్లిస్ అభ్యర్థి మీర్జా రియాజ్ ఉల్ హసన్ 63 ఓట్లతో గెలుపొందగా, బీజేపీ అభ్యర్థి గౌతమ్ రావుకు 25 ఓట్లు వచ్చాయి. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానంలో ఇలాంటి పోటీ జరగడం గమనార్హం. జీహెచ్ఎంసీ కార్పొరేటర్లు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కలిపి మొత్తం 112 మంది సభ్యులు ఓటర్లుగా ఉన్నారు. మజ్లిస్ పార్టీకి 49 ఓట్లు ఉండగా, ఇతర పార్టీల మద్దతు లభించింది. మొత్తం ఓటర్లలో 81 మంది కార్పొరేటర్లు, 31 మంది ఎక్స్ అఫిషియో సభ్యులు ఉన్నారు. ఎక్స్ అఫీషియో సభ్యుల్లో 9 మంది ఎంపీలు, 15 మంది ఎమ్మెల్యేలు, ఏడుగురు ఎమ్మెల్సీలు ఉన్నారు. మజ్లిస్, బీఆర్ఎస్ పార్టీలకు ఎక్స్ అఫిషియో సభ్యుల సంఖ్య తొమ్మిది చొప్పున ఉండగా, కాంగ్రెస్ పార్టీకి ఏడు, బీజేపీకి ఆరు ఉన్నాయి.

# పాక్ చెరలో భారత జవాన్.. ఆందోళనలో కుటుంబం

- పొరపాటున పాక్ సరిహద్దు దాటిన బీఎస్ఎఫ్ జవాన్
- పాక్ రేంజర్ల అదుపులో భారత జవాను పూర్ణం సాహూ
- జవాన్ విడుదల కోసం ఇరు దేశాల మధ్య చర్చలు
- కుమారుడిని రక్షించాలంటూ కేంద్రానికి కుటుంబం విజ్ఞప్తి
- జవాన్ క్షేమంపై కుటుంబ సభ్యుల తీవ్ర ఆందోళన



**హైదరాబాద్ పెన్ పవర్:**పొరపాటున సరిహద్దు దాటి పాకిస్థాన్ రేంజర్లకు చిక్కిన భారత సరిహద్దు భద్రతా దళ (బీఎస్ఎఫ్) జవాన్ పూర్ణం సాహూ కుటుంబం తీవ్ర ఆందోళనలో ఉంది. తమ కుమారుడిని సురక్షితంగా స్వదేశానికి తీసుకురావాలని వారు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. జవాన్ విడుదల కోసం ఇరు దేశాల మధ్య చర్చలు ప్రారంభమైనట్లు అధికారులు తెలిపారు. పంజాబ్‌లోని ఫిరోజ్‌పుర్ సెక్టార్‌లో బీఎస్ఎఫ్ 182వ బెటాలియన్‌లో పూర్ణం సాహూ విధులు నిర్వహిస్తున్నాడు. బుధవారం నాడు సరిహద్దు వెంబడి రైతుల భద్రత కోసం గస్తీ కాస్తుండగా అతడికి స్వల్ప అస్వస్థత కలిగింది. దీంతో సేద తీరేందుకు సమీపంలోని ఓ చెట్టు కిందకు వెళ్లాడు. అయితే, ఆ ప్రదేశం పాకిస్థాన్ భూభాగమని గుర్తించలేకపోయాడు. ఫలితంగా సరిహద్దు దాటిన ఆయన్ను పాకిస్థాన్ రేంజర్లు అదుపులోకి తీసుకున్నారు.

ఈ విషయం తెలిసినప్పటి నుంచి సాహూ కుటుంబ సభ్యులు తీవ్ర వేదనకు గురవుతున్నారు. "దేశం కోసం సేవ చేస్తున్నాడు. మూడు వారాల క్రితమే సెలవు ముగించుకుని విధుల్లో చేరాడు. ఇప్పుడు పాకిస్థాన్ కస్టడీలో ఉన్నాడని అధికారులు చెప్పారు. మా అబ్బాయి ఎలా ఉన్నాడో తెలియడం లేదు. క్షేమంగా ఉన్నాడా? అసలు బతికున్నాడా? ఏం జరుగుతోంది? ఎప్పుడు ఇంటికి తిరిగొస్తాడో అర్థం కావడం లేదు" అని జవాన్ తండ్రి భోల్ నాథ్ సాహూ ఆవేదన వ్యక్తం చేశారు.

"మంగళవారం రాత్రి ఆయన నాతో ఫోన్లో మాట్లాడారు. ఆ తర్వాత మళ్లీ ఫోన్ కలవలేదు. బుధవారం రాత్రి ఆయన స్నేహితుడు ఫోన్ చేసి విషయం చెప్పే వరకు మాకు తెలియదు. అప్పటి నుంచి ఏడుస్తూనే ఉన్నాం. మా ఏడేళ్ల బాబు 'నాన్నకు ఏమైంది?' అని అడుగుతున్నాడు. ఏం సమాధానం చెప్పాలో తెలియడం లేదు" అని పూర్ణం సాహూ భార్య కన్నీరుమున్నీరైంది.

సాహూ విడుదల కోసం ఇరు దేశాల భద్రతా బలగాల మధ్య చర్చలు జరుగుతున్నాయని అధికారులు గురువారం రాత్రి ధృవీకరించారు. అయితే, ప్రస్తుతం ఆయన పరిస్థితిపై స్పష్టత లేదు. ఇదిలా ఉండగా, ఇటీవల పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న తరుణంలో ఈ ఘటన చోటు చేసుకోవడం మరింత ఆందోళన కలిగిస్తోంది. తమ కుమారుడిని సురక్షితంగా విడిపించి తీసుకురావాలని ఆ కుటుంబం కేంద్రాన్ని కోరుతోంది.

# పహల్గామ్ దాడి... సర్జికల్ స్ట్రైక్స్ సహా భారత్ ముందు ఉన్న ప్రత్యామ్నాయాలివే!

- పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది మృతితో భారత్‌లో తీవ్ర స్పందన
- పాకిస్థాన్‌పై దౌత్యపరమైన ఒత్తిడి, సింధూ జలాల ఒప్పందం నిలిపివేత
- భారత్ ప్రతిచర్యపై నిపుణుల విశ్లేషణలు
- వైమానిక దాడులు, నియంత్రణ రేఖ దాటి ఆపరేషన్లు, సర్జికల్ స్ట్రైక్స్, ఫిరంగి దాడులు వంటివి ప్రత్యామ్నాయాలుగా చర్చ




**హైదరాబాద్ పెన్ పవర్:**జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో మూడు రోజుల క్రితం జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది పౌరులు ప్రాణాలు కోల్పోవడంపై భారత్ తీవ్రంగా స్పందించింది. ఈ దాడికి ప్రతిస్పందనగా కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. భవిష్యత్ కార్యాచరణపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. పహల్గామ్ దాడి అనంతరం, ఉగ్రవాదానికి ఊతమిస్తుందనే ఆరోపణలు ఎదుర్కొంటున్న పాకిస్థాన్‌పై భారత్ దౌత్యపరమైన ఒత్తిడిని పెంచింది. ఇందులో భాగంగా ఇరు దేశాల మధ్య కీలకమైన సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. పాకిస్థాన్ పౌరుల వీసాలను రద్దు చేసింది. ఇది పాకిస్థాన్‌ను ఆర్థికంగా ఒత్తిడికి గురిచేసే చర్యగా భావిస్తున్నారు. మరోవైపు, పహల్గామ్ మారణహోమానికి పాల్పడిన ఉగ్రవాదులకు తగిన రీతిలో బదులివ్వాలనే డిమాండ్లు బలంగా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో, భారత్ ఎలాంటి సైనిక చర్యలకు దిగవచ్చనే దానిపై రక్షణ రంగ నిపుణులు పలు అంచనాలు వ్యక్తం చేస్తున్నారు. వారి విశ్లేషణల ప్రకారం, భారత్ ముందు ప్రధానంగా నాలుగు రకాల సైనిక ప్రత్యామ్నాయాలు ఉన్నట్లు కనిపిస్తోంది.

**వైమానిక దాడులు**

భారత వైమానిక దళం వద్ద ఉన్న అత్యాధునిక రఫేల్, సుఖోయ్, మిరాజ్ యుద్ధ విమానాలను ఉపయోగించి పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలు లేదా ఇతర కీలక లక్ష్యాలపై వైమానిక దాడులు చేయడం ఒక మార్గం. ఈ విమానాలకు శత్రువుల రక్షణ వ్యవస్థలను ఛేదించే సామర్థ్యం ఉంది. అయితే, గతంలో బాలాకోట్ దాడుల అనంతరం తలెత్తిన పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, అంతర్జాతీయ ఒత్తిడిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాల్సి ఉంటుందని నిపుణుల అభిప్రాయపడుతున్నారు.

**నియంత్రణ రేఖ దాటి ఆపరేషన్లు**

సిమ్లా ఒప్పందాన్ని పక్కన పెడతామని పాకిస్థాన్ ఇటీవల బెదిరింపు ధోరణికి పాల్పడింది. దీని ప్రకారం నియంత్రణ రేఖను గుర్తించనట్లు అవుతుంది. ఈ నేపథ్యంలో భారత్ నియంత్రణ రేఖను దాటి ఉగ్రవాద శిబిరాలపై నేరుగా దాడులు చేసే అవకాశం ఉందని విశ్లేషకులు అంటున్నారు. నియంత్రణ రేఖ వద్ద పాక్ తరచూ జరుపుతున్న కాల్పుల విరమణ ఉల్లంఘనలను కారణంగా చూపుతూ ఈ ఆపరేషన్లు చేపట్టవచ్చు. కానీ, ఈ ప్రాంతంలోని క్లిష్టమైన భౌగోళిక పరిస్థితులు, బలమైన పాక్ సైనిక స్థావరాలు, ఆపరేషన్లకు పట్టే సుదీర్ఘ సమయం వంటివి సవాళ్లుగా మారే అవకాశం ఉంది.

**నిర్దిష్ట లక్ష్యాలపై సర్జికల్ స్ట్రైక్స్**

గతంలో మాదిరిగా, అత్యంత కీలకమైన, భారీ లక్ష్యాలను ఎంచుకుని వాటిపై పరిమిత స్థాయిలో మెరుపు దాడులు లేదా సర్జికల్ స్ట్రైక్స్ చేయడం మరో ప్రత్యామ్నాయం. అయితే, పహల్గామ్ దాడి తర్వాత పాకిస్థాన్ సైన్యం, సరిహద్దుల్లోని ఉగ్రమూకలు మరింత అప్రమత్తంగా ఉండే అవకాశం ఉన్నందున, ఈ తరహా దాడుల్లో విజయం సాధించడం అనేది అత్యంత కచ్చితమైన ఇంటెలిజెన్స్, పటిష్టమైన ప్రణాళిక, ప్రత్యేక దళాల నైపుణ్యంపై ఆధారపడి ఉంటుంది.

**ఫిరంగులు, స్నైపర్లతో దాడులు**

నియంత్రణ రేఖ వెంబడి ఉన్న శత్రు సైనిక స్థావరాలు, ఉగ్రవాదుల చొరబాటు మార్గాలు, సరఫరా వ్యవస్థలను లక్ష్యంగా చేసుకుని భారీ ఫిరంగులు, స్నైపర్ రైఫిల్స్, మోర్టార్లతో దాడులు జరపడం నాలుగో అవకాశంగా చెబుతున్నారు. ఈ రకమైన దాడులతో ఉద్రిక్తతలు పెద్దగా పెరిగే అవకాశం తక్కువగా ఉంటుందని, అయితే వీటి ప్రభావం కూడా పరిమితంగానే ఉండవచ్చని అంచనా.

# పహల్గాం ఉగ్రదాడి.. 'ఒక ముస్లింగా నేను క్షమాపణలు కోరుతున్నా'.. కాశ్మీరీ నటి హీనా ఖాన్ పోస్ట్




**హైదరాబాద్ పెన్ పవర్:**జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన విధ్వంసకర ఉగ్రదాడిపై నటి హీనా ఖాన్ తన మౌనాన్ని వీడారు. గురువారం (ఏప్రిల్ 24), నటి సోషల్ మీడియాలో ఈ దారుణమైన సంఘటనను ఖండిస్తూ ఒక సుదీర్ఘ నోట్ పోస్ట్ చేసింది. ఈ దుశ్చర్యకు పాల్పడిన వారు తన దృష్టిలో అసలు మనుషులే కాదని తెలిపింది. హీనా స్వయంగా కాశ్మీరీ. గత కొంతకాలంగా నటి హీనా ఖాన్ బ్రెస్ట్ క్యాన్సర్ తో పోరాడుతోంది. ఇటీవలే చికిత్స తీసుకుని విరామం కోసం కాశ్మీర్‌లోని తన స్వస్థలానికి వెళ్లింది. పహల్గాం దాడి మధ్య ఆమె చికిత్స కోసం ముంబైకి తిరిగొచ్చింది. అంతలోనే ఈ ఘటన జరగడంతో ఓ ఎమోషనల్ నోట్ రాసి, బాధితులకు న్యాయం జరగాలని డిమాండ్ చేసింది. 'ముస్లింలమని చెప్పుకునే హృదయం లేని, అమానుషమైన, బ్రెయిన్ వాష్ చేసిన ఉగ్రవాదులు ఈ దాడి చేసిన విధానం చాలా దారుణం. తమను తాము ముస్లింలుగా చెప్పి.. ఎదుటి వారిపై కరుణ చూపకుండా కాల్పులు జరిపిన విధానం భయంకరమైనది. దీన్ని ఖండిస్తున్నాను. అది నా హృదయాన్ని విచ్ఛిన్నం చేస్తుంది. మరియు ఒక ముస్లింగా, నా తోటి హిందువులందరికీ మరియు నా తోటి భారతీయులందరికీ నేను క్షమాపణలు కోరుతున్నాను. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన అమాయకులకు సంతాపం తెలుపుతున్నాను. అది ఓ చీకటి రోజు. కనీసం మానవత్వం లేకుండా ఈ దాడికి పాల్పడ్డారు. "దీనికి బేషరతుగా ప్రతీకారం తీర్చుకోవాలనే భారతదేశం యొక్క సంకల్పానికి'తాను మద్దతు ఇస్తానని హీనా చెప్పింది.

అలాగే హీనా ప్రస్తావిస్తూ.. 'ఇలా చేసిన వారు ఏ మతాన్ని అయినా అనుసరించవచ్చు. వారు నాకు మనుషులు కాదు. కొంతమంది ముస్లింల చర్యకు నేను ఎంత సిగ్గుపడుతున్నాను. మతాలు, కులాల కంటే ముందు మనమందరం భారతీయులమని, మనం ఒక్కటిగా కలిసి రావాలి. ఈ ఘటనపై ఎవ్వరూ రాజకీయాలు చేయొద్దు. విభజనలు వద్దు. ద్వేషం వద్దు. ఏదైనా సరే. మనం ముందుగా భారతీయులం. జై హింద్ 'ఆమె ముగింపు మాటలు మానవత్వాన్ని ప్రేరేపించేవిగా ఉన్నాయి.ప్రస్తుతం నటి హీనా ఖాన్ చేసిన ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఆమె నోట్ ద్వారా ఇచ్చిన సందేశం నెటిజన్లతో పాటుగా ఆమె అభిమానులను ఆకట్టుకుంది. నిజాయితీ, కరుణ మరియు సంఘీభావంతో ఇచ్చిన ఈ పిలుపుకు సోషల్ మీడియాలో విస్తృత మద్దతు లభిస్తుంది. అందరూ మీలా ఆలోచిస్తే ఈ విద్వేష ఘటనలు జరగవని నెటిజన్లు పోస్టులు పెడుతున్నారు. అలాగే, మీరు మీ ఆనారోగ్యాన్ని జయించి, త్వరగా మాములు స్థితికి రావాలని ఆశిస్తూ కామెంట్స్ చేస్తున్నారు.

అయితే హీనా కెరీర్ విషయానికొస్తే.. పలు ప్రయివేట్ సాంగ్స్, బిగ్ బాస్ హిందీ 14వ సీజన్ లో కంటెస్టెంట్ గా పాల్గొని అలరించింది. ఆ తర్వాత 6కి పైగా సినిమాల్లో హీరోయిన్ గా నటించింది. ఇందులో "హ్యాక్" అనే సినిమా ప్రేక్షకులను బాగానే ఆకట్టుకుంది. అలాగే నాగిన్, ఇండియన్ ఐడల్, యే రిష్తా క్యా కెహ్లతా హై అనే సీరియల్, షోస్ ద్వారా బుల్లితెర ప్రేక్షకులను బాగా అలరించింది.

# అమ్మాయిల వీడియోలు తీసి ఇతరులకు పంపిస్తున్నారు: వీబీఐటీ కాలేజీ విద్యార్థుల ఆందోళన, ఉద్రిక్తత

**హైదరాబాద్ పెన్ పవర్:**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఘట్‌కేసర్ మండలం ఔషాపూర్‌లోని విజ్ఞాన భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (వీబీఐటీ) ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం నాడు తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కళాశాల మహిళా హాస్టల్ వార్డెన్ తమ వీడియోలను రహస్యంగా చిత్రీకరించి ఇతరులకు పంపుతున్నారని ఆరోపిస్తూ విద్యార్థినులు, విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు.వివరాల్లోకి వెళితే, కళాశాల హాస్టల్ వార్డెన్‌గా పనిచేస్తున్న రూప అనే మహిళ, హాస్టల్‌లోని విద్యార్థినుల ప్రమేయం లేకుండా వీడియోలు తీస్తున్నారని విద్యార్థులు ఆరోపించారు. అంతేకాకుండా, ఆ వీడియోలను మరో వార్డెన్‌కు షేర్ చేశారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయం వెలుగులోకి రావడంతో విద్యార్థులు ఒక్కసారిగా ఆందోళనకు దిగారు. వార్డెన్ రూపను వెంటనే విధుల నుంచి తొలగించి, ఆమెను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ కళాశాల ప్రాంగణంలో బైఠాయించి నిరసన తెలిపారు.సమస్యను పరిష్కరించాల్సింది పోయి, ఆందోళన చేస్తున్న వారిలో దాదాపు 15 మంది విద్యార్థులను యాజమాన్యం హాస్టల్‌లోనే బలవంతంగా నిర్బంధించిందని విద్యార్థులు ఆరోపించారు. దీంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. తమకు న్యాయం చేయాలని, బాధ్యులైన వార్డెన్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు నినాదాలు చేశారు. ఈ ఆరోపణలపై కళాశాల యాజమాన్యం నుంచి అధికారికంగా స్పందన రావాల్సి ఉంది.

ఎస్సీ వర్గీకరణ చట్టంపై హైకోర్టుకు

# మాల మహానాడు

- మొదటి పేజీ తరువాయి

విచారణకు స్వీకరించే సమయంలో తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి, జస్టిస్ రేణుకా యార ధర్మాసనం సుప్రీంకోర్టు గైడ్ లైన్స్ ఆధారంగా ఎస్సీ వర్గీకరణ జరగలేదా.? అని ప్రశ్నించింది. పిటిషనర్ల తరఫున న్యాయవాదులు డీవీ సీతారాం మూర్తి తన వాదనలు వినిపిస్తూ.. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం వెనుకబాటుతనాన్ని నిర్ణయించడానికి డేటా చాలా కీలకమని పేర్కొన్నారు. పిటిషన్ పై విచారణ జరిపేందుకు ఉన్నత న్యాయస్థానం అంగీకరించింది. కౌంటర్లు దాఖలు చేయాలని రాష్ట్రప్రభుత్వాన్ని ఆదేశిస్తూ విచారణ వాయిదా వేసింది.

## అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రపంచానికి చాటి చెప్పాం

- మొదటి పేజీ తరువాయి

రాంమోహన్‌రెడ్డి తదితరులతో కలిసి మీడియాతో భట్టి మాట్లాడుతూ... "ఈ సదస్సు ద్వారా తెలంగాణకు పెట్టుబడులు ఆహ్వానించాం. గతంలో ప్రపంచం మొత్తం రెండు కూటములుగా విడిపోయినప్పుడు నాటి ప్రధాని నెహ్రూ అలీన విధానంతో దిశా నిర్దేశం చేశారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక, రాజకీయ, సామాజిక అసమానతలు పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో అహింస, సత్యం, సామాజిక న్యాయం అనే మూడు ప్రాథమిక మూల సిద్ధాంతాలతో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ భారత్ సమ్మిట్ ద్వారా మరోసారి దిశా నిర్దేశం చేస్తోంది. శాంతి, ప్రగతి కాముకులు, ప్రపంచ న్యాయం కోరుకునే వారు చర్చల్లో పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఈ సదస్సు చరిత్రలో నిలిచిపోతుంది. అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయాన్ని మేళవించి కాంగ్రెస్ మూల సిద్ధాంతాలను ముందుకు తీసుకెళుతున్న విధానాన్ని ప్రపంచ ప్రతినిధులకు వివరించగా వారు సంతోషం వ్యక్తంచేశారు. దేశానికే ఆదర్శంగా నిలవబోతున్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని వారిని కోరాం. శాంతి, అహింసా మార్గంలో గ్లోబల్ జస్టిస్ సాధనకు కాంగ్రెస్‌తో కలిసి రావాలని పిలుపునిచ్చాం" అని వివరించారు. సల్మాన్‌ఖుర్షీద్ మాట్లాడుతూ... "పెట్టుబడులను ఆకర్షించడానికి భారత్ సమ్మిట్ ఏర్పాటు చేయాలనేది తెలంగాణ ప్రభుత్వ వినూత్న ఆలోచన. ఇప్పటికే దేశ, విదేశాల నుంచి తెలంగాణకు పెట్టుబడులు వస్తున్నాయి. మరిన్ని రావాలని ఆకాంక్షిస్తున్నాం" అని అన్నారు.

## మలేరియా దినోత్సవం సందర్భంగా ర్యాలీ కార్యక్రమం

హైదరాబాద్ పెన్ పవర్: ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా చాగలమర్రి పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి అంజలి ఆధ్వర్యంలో ర్యాలీ కార్యక్రమం మరియు ప్రతిజ్ఞ చేయడం జరిగింది. దోమ పుట్టరాదు, దోమ కుట్టరాదు, దోమ కాటు పెను ప్రమాదం శుభ్రత ఉండే ఆధ్వర్యంలో లేకుంటే అనారోగ్యం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి దోమల వ్యాప్తిని అరికట్టండి వంటి నినాదాలు చేస్తూ

ర్యాలీని నిర్వహించడం జరిగింది. ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించేటట్లు చూడాలని ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ రామలింగారెడ్డి,ఎల్ టి నాయక్, యు డి ఎల్ సత్యనారాయణ, హెల్త్ అసిస్టెంట్ మనోహర్, జిఎన్ఎమ్ లు, ఏఎన్ఎమ్ లు, మరియు ఆశ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# బ్యాంకు లింకేజీ ఉంటేనే.. యువతకు ఉపాధి యూనిట్లు

హైదరాబాద్ పెన్ పవర్:ఆ యూనిట్లకు బ్యాంకు లింకేజీ తప్పనిసరి చేయాలని సూచించింది. యువ వికాసం పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 16.23 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఇందులో కేటగిరీ-1 కింద రూ.50 వేల విలువైన యూనిట్‌కు నూరుశాతం రాయితీ ఉంది. బ్యాంకు లింకేజీ లేకుండా ఈ రుణాన్ని అమలు చేయాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. కేటగిరీ-2, 3, 4లలో యూనిట్ వ్యయంలో రాయితీ తీసివేయగా, లబ్ధిదారు వాటా కింద బ్యాంకు రుణం తీసుకోవాలి. కేటగిరీ-2 కింద యూనిట్ వ్యయం రూ.లక్షలో పదిశాతం, కేటగిరీ-3 కింద రూ.లక్ష - రూ.2 లక్షల వరకు 20 శాతం, కేటగిరీ-4 కింద రూ.2 లక్షలు- రూ.4 లక్షల వరకు 30 శాతం చొప్పున బ్యాంకు లింకేజీ తప్పనిసరి. గతంలో బ్యాంకు రుణాలు సకాలంలో మంజూరు కాకపోవడం, తప్పనిసరిగా లబ్ధిదారు ఇచ్చే రుణానికి పూచీకత్తు పెట్టాలని చెప్పడంతో కొందరికి యూనిట్లు మంజూరైనా, రాయితీ విడుదలైనా పథకం అమలు కాలేదు. ఈ తరహా పరిస్థితులను అధిగమించేందుకు యూనిట్ వ్యయంలో రాయితీ తీసివేయగా, మిగతా మొత్తాన్ని సొంతంగా భరిస్తే యూనిట్ మంజూరు చేయాలన్న చర్చ జరిగింది. ఈ తరహా విధానంతో పథకం లక్ష్యం నెరవేరదని, స్వయం ఉపాధి పథకాలు పక్కదారి పట్టే అవకాశాలున్నట్లు ప్రభుత్వం భావించింది. పథకం కింద ఎంపికైన వారికి తప్పనిసరిగా బ్యాంకు రుణం ఇవ్వాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇటీవల బ్యాంకర్లను ఆదేశించారు. రుణం కింద బ్యాంకులు రూ.1,600 కోట్లు భరిస్తే దాదాపు 5 లక్షల మందికి స్వయం ఉపాధి యూనిట్లు మంజూరవుతాయని తెలిపారు.

**బీసీ సంక్షేమ శాఖకు రూ.4,639.81 కోట్లు విడుదల**

బీసీ సంక్షేమ శాఖ పరిధిలో కల్యాణలక్ష్మి, ఉపకారవేతనాల కోసం ప్రభుత్వం రూ.4,639.81కోట్లు విడుదల చేసింది. కల్యాణలక్ష్మికి రూ.2,173 కోట్లు, బీసీ, ఈబీసీ విద్యార్థుల పోస్టుమెట్రిక్ ఉపకారవేతనాలు, బోధన ఫీజుల కోసం రూ.2,386 కోట్లు, బీసీ విదేశీ విద్యా నిధి పథకానికి రూ.80 కోట్లు ఇచ్చింది.

# రూ.4,150 కోట్లతో 'టీజీ-స్వస్థ్'



హైదరాబాద్ పెన్ పవర్: రాష్ట్రంలో వైద్యరంగం బలోపేతం కానుంది. ఇందుకు ప్రపంచబ్యాంకు నుంచి రూ.4,150 కోట్ల నిధులు రుణంగా అందనున్నాయి. ఈ మేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రపంచబ్యాంకు నిధుల సమీకరణకు సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్) సిద్ధంచేసింది. ఈ ప్రాజెక్టుకు 'తెలంగాణ స్ట్రాటజిక్ విజన్ ఫర్ అటైనింగ్ సస్టెయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఇన్ హెల్త్‌కేర్(టీజీ-స్వస్థ్)'గా నామకరణం చేశారు. ఇప్పటికే ప్రపంచబ్యాంకు ప్రతినిధులు రాష్ట్రంలో పలుమార్లు పర్యటించి డీపీఆర్‌లో ప్రతిపాదనలను అంశాలవారీగా పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. వైద్య ఆరోగ్యశాఖను పూర్తిగా ప్రక్షాళనచేసి పేద రోగులకు అత్యాధునిక వైద్యసేవలు అందించేందుకు ప్రపంచబ్యాంకు నిధులను వినియోగించనున్నారు. ఈ మేరకు డీపీఆర్‌లో ప్రాధాన్యాలవారీగా ప్రతిపాదించారు.

టిమ్స్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో పరికరాలు, ఉస్మానియా ఆసుపత్రి నూతన భవనాల నిర్మాణానికి అత్యధిక నిధులను కేటాయించనున్నారు. ఉస్మానియా నిర్మాణానికి రూ.970 కోట్లు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో పరికరాలకు రూ.749 కోట్లు వెచ్చించనున్నారు.

33 జన్యు క్లినిక్‌లను, కౌన్సెలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేయనున్నారు. గర్భందాల్చే ముందు మహిళలకు సరైన అవగాహన కల్పించడానికి రూ.74 కోట్లతో 'ప్రీ కాన్సెప్షన్ కేర్' సెంటర్లను ఏర్పాటుచేస్తారు.

గ్రామస్థాయిలో ఆరోగ్య శిబిరాల ఏర్పాటుకు రూ.67 కోట్లు, ప్రసూతికేంద్రాల కోసం రూ.81 కోట్లు, నర్సులకు శిక్షణ కేంద్రాలకు రూ.121 కోట్లు కేటాయించనున్నారు.

**ప్రాంతీయ క్యాన్సర్ కేంద్రాలు..**

ప్రపంచబ్యాంకు నిధుల్లో క్యాన్సర్‌పై పోరాటానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోంది. రాష్ట్రంలో క్యాన్సర్ కేసులు అనూహ్యంగా పెరుగుతున్నాయి. ఈ మహమ్మారిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఈ ప్రాజెక్టులో తగినన్ని నిధులు కేటాయిస్తున్నారు. 10 ప్రాంతీయ క్యాన్సర్ సంరక్షణ కేంద్రాలతోపాటు, 33 మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ కేంద్రాలను ఏర్పాటుచేసి ప్రాథమికదశలోనే క్యాన్సర్‌ను గుర్తించి కట్టడిచేసేలా చర్యలు తీసుకుంటున్నారు.

వయోధికుల ఆరోగ్య సంరక్షణకు జిల్లా, ప్రాంతీయ, బోధనాసుపత్రుల్లో జెరియాట్రిక్ వార్డులను రూ.17 కోట్లతో ఏర్పాటు చేయనున్నారు. వారికి ఫోన్‌లో వైద్యులు అందుబాటులో ఉండేందుకు టెలిమెడిసిన్ సేవలకు రూ.7 కోట్లు వెచ్చించనున్నారు.

**జూన్ నుంచి దశల వారీగా నిధులు -దామోదర్ రాజనర్సింహ, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి**

ప్రపంచబ్యాంకు నిధులతో అత్యాధునిక సౌకర్యాలు కల్పించనున్నాం. ముఖ్యంగా అసాంక్రమిక వ్యాధుల కట్టడిపై ప్రత్యేక దృష్టి సారిస్తాం. జిల్లాలవారీగా క్యాన్సర్ కేంద్రాలు ఏర్పాటుచేసి ప్రాథమికదశలోనే క్యాన్సర్ జబ్బును గుర్తించి చికిత్స అందించడం లక్ష్యం. 'గోల్డెన్ అవర్'లో చికిత్స అందించేదిశగా ట్రామాకేర్ సెంటర్లు, పెద్దలకు క్లినిక్‌లు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణాలు చేపట్టనున్నాం. జూన్ నుంచి దశలవారీగా నిధులు రానున్నాయి.

# దుల్మిట్ట మండల కేంద్రంలో భూ భారతి అవగాహన కార్యక్రమం

శుక్రవారం దుల్మిట్ట మండల కేంద్రంలోనీ రైతు వేదిక లో నిర్వహించిన భూ భారతి గురించి అవగాహన కార్యక్రమం,

మద్దూర్ మండల కేంద్రంలోని తాజ్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూ భారతి చట్టం గూర్చి అవగాహన కార్యక్రమాలకి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కలెక్టర్ ఎం. మను చౌదరి, జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హబీద్ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ముందుగా జిల్లా అదనపు కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భూ భారతి చట్టం గురించి క్లుప్తంగా వివరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.

గతం లో ఎంతో మంది భూ సమస్యలు ఎదుర్కొన్న విషయాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం మేధావులు, ప్రజలు, ఇతలరులందరితో చర్చించి సలహాలు, సూచనలు స్వీకరించి 14 ఏప్రిల్ 2025 తేదీ నాడు ఈ భూ భారతి చట్టం అమలులోకి తెచ్చింది.

ఈ చట్టం లో అందరికీ అనుకూలంగా ఉండడం కోసం కొన్ని మార్పులు చేశారు.

సాదా బైనామా లో తెల్ల కాగితం మీద భూ విక్రయాలు జరిగిన వాటి గూర్చి భూ భారతి లో కొత్త చట్టం తీసుకొచ్చారు. దీనికి సంబంధించిన ప్రక్రియ గూర్చి అధికారులు మీకు క్లుప్తంగా విని మీకున్న సందేహాలు తెలిపితే నివృత్తి చేస్తారు.

రెవెన్యూ రికార్డు లో ఒకరి పేరు మీది ఇంకొకరి రావడం, వారసత్వ పరమైన వాటికి ఈ చట్టం లో వెసులుబాటుతో పాటు డాక్యుమెంట్ వెరిఫై మరియు ఫీల్డ్ ఎంక్వైరీ చేసి, ఇరు వర్గాలను పిలిపించి ఇద్దరీ వద్ద డాక్యుమెంట్ వెరిఫై చేసి నిర్ణిత కాల వ్యవధిలో పరిష్కరించే అవకాశం ఈ చట్టం లో కల్పించారు. భూమికి సంబంధించిన ఎలాంటి విషయాలైనా జిల్లా లో ఆర్డీవో, అదనపు కలెక్టర్, కలెక్టర్ స్థాయిలో జరుగుతాయి.




మనిషికి ఆధార్ భూమికి భూ దార్ కార్డ్ అని భూమి యొక్క హద్దులు జిపిఆర్ఎస్, లో పొందుపరిచే విధంగా పగడ్బందిగా ఉంచడం లో ఈ చట్టం భూ దార్ కార్డ్ ఉపయోగపడుతుందని దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని తెలిపారు.

భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు.

గ్రామ స్థాయిలో మెయింటైన్ చేసే రికార్డ్స్, పట్టేదార్, రైతు, ఇతరులు రికార్డు కావాలని అప్లై చేసుకుంటే నిర్ణీత కాల వ్యవధిలో తీసుకునే వెసులుబాటు ఈ చట్టం లో ఉంది.

ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రామ్మూర్తి, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి, ఆయా మండల ప్రత్యేక అధికారులు, మండలం తహసిల్దార్ ఎంపీడీవో ఇతర ప్రజాప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

## అన్నదాతలు అమ్మానాన్నాల తర్వాత భూమినే నమ్ముకుంటారు

**హైదరాబాద్ పెన్ పవర్:**గతంలో తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పట్వారి వ్యవస్థ ఉండేదని అప్పుడు సంవత్సరానికి ఓసారి జమాబంది చేసి భూముల వివరాలు పకడ్బందీగా పహణిలో నమోదు చేసేవారని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. టేకుమట్ల మండలంలోని అమ్మా ఫంక్షన్ హాలులో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తల్లిదండ్రులు తరువాత భూ మాతను నమ్ముకోవడం జరుగుతుందని తెలిపారు. అలాంటి భూములకు ప్రజలకు హక్కులు లేక ధరణిలో చాలా ఇబ్బందులు పడ్డారని అన్నారు. దరణిలో జరిగిన పొరపాట్లను పరిష్కరించే అధికారం అధికారులకు లేకపోవడం వల్ల సివిల్ కోర్టుకు వెళ్లాల్సి వచ్చేదని అందువల్ల నానా అవస్థలు పడుతూ కోర్టుల చుట్టూ తిరిగి తిరిగి నానా అవస్థలు పడ్డారని తెలిపారు. ధరణి స్థానంలో నూతన చట్టాన్ని తేవడానికి ప్రభుత్వం నిపుణులతో కమిటీని వేసి అన్ని రాష్ట్రాల్లో పరిశీలించి రైతులకు సులువైన చట్టాన్ని అందుబాటులో తెచ్చినట్లు తెలిపారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పనకు రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు మండలాలను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని రైతు సదస్సులు నిర్వహిస్తూ రైతుల నుండి సలహాలు సూచనలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులు నుండి వచ్చిన సలహాలు, సూచనలు భూ భారతి చట్టంలో పొందుపరచడానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వీఆర్వోల నియమించి గ్రామ రెవెన్యూ అధికారులను తీసుకోనున్నట్లు తెలిపారు. తద్వారా భూముల హక్కులు సులువుగా రైతుకు తీసుకోవడానికి వెసులుబాటు కల్పించేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తుందని అన్నారు. రైతు ప్రభుత్వంగా రైతులకు అన్ని రకాలుగా అన్ని అండదండలు అందిస్తూ ఎవరైతే భూములు కొనుగోలు చేసి పట్టాలు రాక ఇబ్బందులు. పడే వారి సమస్యలు పరిష్కారం చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితులు బాగా లేకున్నా ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని రైతులకు అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. ఈ భూ భారతి చట్టంలో భూ సమస్యలు పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.

పట్టాలు రావడం వల్ల రైతు భరోసా, రైతు బీమా బ్యాంకు రుణాలు వస్తాయని తెలిపారు. రైతులు గ్రామాలలో భూ భారతి చట్టంపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. మే మాసంలో మన జిల్లాలో ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక చేసి భూ సమస్యలు పరిష్కారం. కొరకు రైతు సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. భూభారతి చట్టం జూన్ రెండో తేదీ నుంచి అమల్లోకి రానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డిఓ రవి, తహసీల్దార్ హేమ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## జీపీ కార్యదర్శిని సస్పెండ్ చేయాలి

**హైదరాబాద్ పెన్ పవర్:** దామరచర్ల మండలం వాడపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట గ్రామస్తులు ఆందోళనకు దిగారు. కార్యదర్శి శేఖర్ బాబు విధుల పట్ల నిర్లక్ష్యం,నిధులు దుర్వినియోగానికి పాల్పడుతున్నాడంటూ ఆరోపించారు. గ్రామంలో తాగునీటి,పారిశుద్ధ్య సమస్య తీవ్రంగా నెలకొందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేసారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోవట్లేదంటూ వెల్లడించారు. కార్యదర్శి శేఖర్ బాబును వెంటనే సస్పెండ్ చేయాలంటూ డిమాండ్ చేసారు. .

## టైర్ దుకాణంలో అగ్ని ప్రమాదం

**మిర్యాలగూడ: పెన్ పవర్:** నల్గొండ జిల్లా మిర్యాలగూడ హనుమాన్ పేట ఫ్లై ఓవర్ బ్రిడ్జి సమీపంలో ఈరోజు తెల్లవారుజామున అగ్ని ప్రమాదం సంభవించింది. స్థానికంగా ఉన్న విజయలక్ష్మి టైర్ రి ట్రేడింగ్ షాపులో నుండి ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. మంటలు చుట్టుపక్కలకు వ్యాపిస్తుండటంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు.సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది ఫైర్ ఇంజన్ సాయంతో మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనలో ప్రాణ నష్టం జరగలేదు కానీ సుమారు 10 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని టైర్ల షాప్ యజమాని తెలిపారు .తనకు ఎటువంటి ఇన్సూరెన్స్ లేదని ప్రభుత్వం మానవత దృక్పథంతో ఆదుకోవాలని కోరారు. షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగిందా లేదా మరి ఏదైనా కారణాలు ఉన్నాయని విచారణ జరుపుతున్నారు

## రజతోత్సవ సభాస్థలిని పరిశీలించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వరంగల్: పెన్ పవర్:**ఈనెల 27న జరిగే రజతోత్సవ సభ ఏర్పాట్లను ఉమ్మడి జిల్లా బి.ఆర్.ఎస్ శ్రేణులు తరలిరావడానికి రూట్ మ్యాప్ మాజీ ఎం.ఎల్.ఏ పెద్ది.సుదర్శన్ తోలి కలసి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాధనలో కె.సి.ఆర్ ఎన్నో చారిత్రాత్మక సభలు నిర్వహించారని అంతకు మించి సభను నిర్వహించి బి.ఆర్.ఎస్ తన రికార్డును మరోసారి రుజువు చేసుకోబోతున్నదని అన్నారు. పది లక్షల మందికి తగ్గకుండా ఉండే ఈ సభకు పార్టీ అన్ని ఏర్పాట్లు చేసిందని అన్నారు. రాష్ట్ర సాధకుడు కె.సి.ఆర్ చేయబోయే దిశా నిర్దేశం కోసం తెలంగాణ ప్రజలే కాక యావత్ భారత ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు.ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి సభను విజయవంతం చేస్తారని నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు.

నిరంజన్ రెడ్డి వెంట జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ మండల,పట్టణ అధ్యక్షులు పలుస.రమేష్ గౌడ్,వనం.రాములు,మాణిక్యం,రాళ్ళ.కృష్ణయ్య,నాయకులు లక్ష్మారెడ్డి,రఘుపతి రెడ్డి,దిలీప్ రెడ్డి,రఘుపతి రెడ్డి,విజయ్ కుమార్, కర్రేస్వామి,సామ్యా నాయక్,శేషివర్ధన్ రెడ్డి,కుమార్ యాదవ్,ఎల్లారెడ్డి,వడ్డే.రమేష్ తదితరులు ఉన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రులు నియమ నిబంధనలు పాటించాలి



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రైవేట్ ఆస్పత్రులు నియమ నిబంధనలు పాటించాలని జిల్లా మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ గారితో కలిసి ప్రైవేట్ ఆస్పత్రులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ ఆస్పత్రులు ,స్కానింగ్ సెంటర్స్ నిబంధనలు అతిక్రమించకుండా ప్రజలకు వైద్యం అందించాలని, ప్రతి నెల ఫారం ఎఫ్ లను ఆన్లైన్లో సబ్మిట్ చేసిన తర్వాత ఒక కాపీ వారికి కేటాయించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఐదవ తారీకు లోపల సబ్మిట్ చేయవలెనని తెలిపారు. స్కానింగ్ చేసే చోట పేషంట్లకు కనబడే విధంగా లింగ నిర్ధారణ చేయడం చట్టరీత్యా నేరమని తెలిపే ఫ్లెక్సీలను అతికించవలేనని, సిజేరియన్ ఆపరేషన్ జరిగినట్టయితే సి సెక్షన్ ఆడిట్ ఫార్ము జిల్లా కార్యాలయంలో సమర్పించవలేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, హెల్త్ ఎడ్యుకేటర్స్ కటుకం భూమేశ్వర్, తరాల శంకర్, సూపర్వైజర్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# వీరబల్లి అటవీ ప్రాంతంలో 8మంది స్మగ్లర్లు అరెస్టు

**హైదరాబాద్ పెన్ పవర్:**వీరబల్లి అటవీ పరిధిలో 8మంది ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్టు చేసి వారి నుంచి 12 ఎర్రచందనం దుంగలతో పాటు ఒక మోటారు సైకిల్ ను శుక్రవారం టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్స్ (ఆర్ఎస్ఏఎస్టీఎఫ్) హెడ్ ఎల్. సుబ్బారాయుడు ఆదేశాల మేరకు, టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ జి. బాలిరెడ్డి మార్గనిర్దేశత్వం లో ఆర్ ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ ఎస్ ఐ విశ్వనాథ్ టీమ్ స్థానిక ఎఫ్బీఓ అనిల్ కుమార్ తో కలసి గురువారం నుంచి అన్నమయ్య జిల్లా వీరబల్లి అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. శుక్రవారం ఉదయం క్వారీ పాయింట్ వద్ద కొంతమంది వ్యక్తులు, ఒక మోటారు సైకిల్ తో కనిపించారు. వారిని పోలీసులు సమీపించే సరికి వాళ్ళు పారిపోవడానికి ప్రయత్నించారు. దీంతో అప్రమత్తమైన టాస్క్ ఫోర్స్ పోలీసులు వారిని చుట్టుముట్టి పట్టుకున్నారు. చుట్టుపక్కల వెతకగా సమీపంలోని 12 ఎర్రచందనం దుంగలు లభించాయి. పట్టిబడిన వారిని తమిళనాడుకు చెందినవారు గా గుర్తించారు. వారిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించగా వారిని డీఎస్పీలు శ్రీనివాసులు రెడ్డి, షరీఫ్ లు విచారించారు. ఎస్ ఐ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# హుస్నాబాద్ డివిజన్ పోలీస్ అధికారులతో పెండింగ్ ఉన్న కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ



**సిద్దిపేట పెన్ పవర్:**2024, 2025 అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులలో గ్రేవ్, నాను గ్రేవ్ కేసుల గురించి ఏసిపి. సీఐలను, ఎస్ఐ లను పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ అడిగి తెలుసుకున్నారు.
సిసిటిఎన్ఎస్ డాటా ప్రకారం క్రైమ్ రివ్యూ నిర్వహించడం జరుగుతుందన్నారు
ప్రతి అంశాన్ని సీసీటీఎన్ఎస్ డాటాలో పొందుపరచాలని సూచించారు
నూతన టెక్నాలజీ ఉపయోగించడం నేర్చుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు.
ప్రతి దరఖాస్తు పై విచారణ జరిపి వెంటనే కేసు నమోదు చేయాలి కేసు నమోదు చేయడంలో ఎలాంటి జాప్యం జరిపిన శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఫిర్యాదు దారుల మర్యాదకు భంగం కలిగించవద్దుమహిళల రక్షణకు పెద్దపీట వేయాలి.కేసులలో పరిశోధన పారదర్శకంగా ఉండాలిపోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. సిసిటిఎన్ఎస్ డాటా ప్రకారం క్రైమ్ రివ్యూ నిర్వహించడం జరుగుతుందన్నారు, ప్రతి అంశాన్ని సీసీటీఎన్ఎస్ డాటాలో పొందుపరచాలని సూచించారు, నూతన టెక్నాలజీ ఉపయోగించడం నేర్చుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు, ప్రతి దరఖాస్తు పై విచారణ జరిపి వెంటనే కేసు నమోదు చేయాలి కేసు నమోదు చేయడంలో ఎలాంటి జాప్యం జరిపిన శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వేసవికాలం అయినందున పెట్రోలింగ్, బ్లూ క్లోట్స్ రాత్రి సమయంలో బాగా నిర్వహించాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. సస్పెక్ట్, రౌడి, కేడి డిసి వారిని తనిఖీ చేసి వారిపై నిఘా ఉంచి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. సిటిజన్ ఫీడ్బ్యాక్ పై ఫిర్యాదుదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. సీసీ కెమెరాల వల్ల కలిగే ఉపయోగాల గురించి ప్రజలకు తెలియపరచి గ్రామాలలో పట్టణాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు, రోడ్లపై ధాన్యం ఆరబెట్టవద్దని అడవి పందుల నుండి రక్షించడానికి కొంతమంది రైతులు చుట్టూ కరెంటు వైర్లు వేస్తున్నారు వారందరిని పిలిపించి ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదని అవగాహన కల్పించాలని సూచించారు, పోలీస్ అధికారులు సిబ్బంది తరచుగా గ్రామాలను సందర్శిస్తూ ప్రజలతో సత్సంబంధాలు ఏర్పరచుకొని గ్రామాలలో పట్టణాలలో డ్రగ్స్ సైబర్ నేరాలు రోడ్డు ప్రమాదాలు ఆత్మహత్యలపై అవగాహన కల్పించాలని సూచించారు.ఈ సమావేశంలో హుస్నాబాద్ ఏసిపి సతీష్, హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, చేర్యాల సిఐ శ్రీను, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, ఏఓ యాదమ్మ, సూపరిండెంట్ మమ్మద్ ఫయాజుద్దీన్, హుస్నాబాద్ డివిజన్ ఎస్ఐ లు మహేష్, అభిలాష్, విజయ్ భాస్కర్, నిరేష్, షేక్ మహబూబ్, రాజు, కోర్టు మానిటర్ ఎస్ఐ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల సత్వర పరిష్కారానికే భూభారతి చట్టం:




**కరీంనగర్ పెన్ పవర్::**రెండంచెల అప్పీలు వ్యవస్థతో రైతులకు మేలు ప్రతి గ్రామంలో నాలుగు రకాల రికార్డుల నిర్వహణ అందరికీ కనబడేలా భూముల వివరాలు.అవగాహన సదస్సుల్లో కలెక్టర్నిర్ణీత గడువులోగా రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకొచ్చినట్లు కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శుక్రవారం జమ్మికుంట మున్సిపల్ కార్యాలయం, ఇల్లందకుంట రైతు వేదికల్లో ఏర్పాటుచేసిన భూభారతి చట్టంపై అవగాహన సదస్సుల్లో కలెక్టర్ మాట్లాడారు.ధరణి చట్టంలో నిబంధనలు సరిగా లేకపోవడంతో తమ భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రైతులు కోర్టుల చుట్టూ తిరిగే వారన్నారు.కేవలం కలెక్టర్ కే బాధ్యతలు అప్పగించడంతో పని భారం పెరిగి దరఖాస్తులు పరిష్కరించలే కపోయామని అన్నారు.ధరణి చట్టంలో ఉన్న 33 మాడ్యూల్స్ లో తమ సమస్య ఏం మాడ్యూల్ లోకి వస్తుందో తెలియక, ఎలా ఫిర్యాదు చేయాలో తెలియక రైతులు ఇబ్బంది పడేవారని పేర్కొన్నారు.
భూభారతి చట్టంలో తహసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ కు అధికారాలు ఇవ్వడంతో రైతుల సమస్యలు సులువుగా పరిష్కారం అవుతాయని వివరించారు.కొత్త చట్టంలో మనిషికి ఆధార్ మాదిరి భూమికి భూదార్ సంఖ్య కేటాయించినట్లు తెలిపారు. దీంతో భూ ఆక్రమణలకు అడ్డుకట్ట పడుతుందన్నారు.
న్యాయ నిపుణులు, రెవెన్యూ ఉన్నతాధికారులు, రైతు సంఘం నాయకులతో సమావేశం నిర్వహించి భూభారతి చట్టం రూపొందించారన్నారు.ధరణి చట్టంలో కబ్జాదారు కాలమ్ అనుభవదారు కాలమ్ పక్కన పెట్టడంతో సమస్యలు తలెత్తాయని.. భూభారతి చట్టంలో మాత్రం క్షేత్రస్థాయిలో సర్వే, విచారణ జరిపిన తర్వాతే భూమి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయనున్నట్లు వివరించారు.ప్రతి గ్రామంలో నాలుగు రకాల రికార్డులను నిర్వహిస్తారని.. ఏటా జరిగే భూమార్పుల రిజిస్టర్, చెరువులు, కుంటలు వంటి భూముల రిజిస్టర్, గ్రామ పహానీ, ప్రభుత్వ భూముల రిజిస్టర్ వంటి రికార్డులు నిర్వహిస్తారన్నారు.
రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ సమయంలో తప్పులు జరిగితే అప్పీలు చేసుకునే హక్కు రైతులకు కల్పించారని వివరించారు.
రైతులెవరు ఆందోళన చెందవద్దని.. అందరి భూ సమస్యలను పరిష్కరిస్తామని కలెక్టర్ సూచించారు. గతంలో దరఖాస్తులను పరిష్కరించే అధికారం కలెక్టర్ కు మాత్రమే ఉండేదని.. ఇటీవల ప్రభుత్వం డెలిగేషన్ ఆఫ్ పవర్స్ తీసేసి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించే అధికారం తహసిల్దార్, ఆర్డిఓ లకు అప్పగించిందన్నారు. దీంతో జిల్లాలో ఉన్న భూ సమస్యలు 11 వేల నుంచి రెండు వేలకు తగ్గాయని పేర్కొన్నారు.హుజురాబాద్ ఆర్డీఓ రమేష్ బాబు మాట్లాడుతూ.. భారతి చట్టంలో ఉన్న వివిధ సెక్షన్లను వివరించారు. ధరణి చట్టంలో తమ భూముల వివరాలను ఎవరికి కనిపించకుండా బ్లాక్ చేసే అధికారం రైతుకు ఉండేదని. భూభారతి చట్టంలో బ్లాక్ చేసే అధికారం ఎత్తివేశారన్నారు. దీంతో రైతుల భూముల వివరాలు అందరికీ తెలుస్తాయని వివరించారు. మోకాపై వివాదాలు ఎత్తకుండా చట్టంలో పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఈ సదస్సుల్లో ఇల్లందకుంట తహసీల్దార్ రాణి, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు